# వసంతోదయం

## నందివాడ వెంకట్రామయ్య

కోకిల పాటతో కొత్తకోడలు నిద్ర లేచింది. నిద్రలో వాడి, నలిగి, దారానికి పట్టుతప్పిన పూలు జలజలా రాలాయి, మంచం మీదనుండి నడుమెత్తి లేవబోతోంటే. గుడ్డిగా వెలుగుతున్న బుడ్డిదీపపు కాంతిలో నుదుటిమీది చిరుచెమట బిందువులు రేగిన ముంగురుల మధ్యనుండి మెరమెరా మెరుస్తున్నాయి.

పసినిమ్మపండులాంటి ముఖం ఉక్కలో పడుకోబట్టి, గడ్డిలో కావేసిన మామిడిపండల్లే అయింది. కాటుక కళ్ళపైన పచ్చటి రెప్పలు భారంగా వాలిఉన్నాయ్, నిద్ర లేచినా. బరువుగా లేచి ఒళ్ళువిరుచుకుంది. చిమ్మెనా దూరకుండా బిగించిన కిటికీ రెక్కలు తెరిచింది. వెన్నెలవెలుగు తెలతెల్లగా మందమైపోతోంది. నందివర్ధనాలు కనులు విప్పిచూస్తున్నాయ్. మంచుపడిన ఆకులు మందంగా గాలికి కదిలీకదలక కదులుతున్నాయ్.

హాయిగా ఆరుబైట దుప్పటి కప్పుకొని చందమామ వెలుగులో సపోటా చెట్టుక్రింద మంచంవేసుకు పడుకునేది. చెట్టుమీద కోకిల కవ్విస్తూ పాటపాడేది. బస్తీవెళ్ళిన భర్త వసంతరావు, రాత్రికి తిరిగివస్తాడని చూచిచూచి, వెన్నెలలో ఒంటరిగా పడుకోటానికి భయమేసి, తలుపులన్నీ బిడాయించి లోపలే పడుకుంది. తలుపుతట్టే చప్పుడుకై, చెవులు నిక్కపొడుచుకొని వేచివేచి నిద్రపోయింది.

క్రిందకు వంగిపోయిన పొద్దుతిరుగుడు పూవు వికసించబోతోంది. కోయిలగానం యింకా ఆపలేదు. గూట్లో పావురాయిలు అప్పుడే 'అవ్ అవ్' మంటూ రెక్కలు విప్పిన చప్పుడయింది. తెల్లతెల్లని వెన్నెల వల్లనైపోకముందే. తూర్పుదిక్కు అరుణారుణమయింది. ప్రకృతంతా చంద్రాస్తమయ సూర్యోదయ సంధిలో, ప్రశాంత విశ్రాంతమై తపోనిష్ఠలోవున్న కైలాసవాసునివలె ఉన్నది. పక్షుల కిలకిలలు, కాకుల గావుకేకలు ఆ విశ్రాంతిని విఘ్నం చేయలేకపోతున్నాయ్.

ఇంతలో కర్రావు వేసిన 'అంబా' అన్న కేకవిని దొడ్లో కట్టివేసిన లేగదూడ 'ఉహాఁయ్-ఉహాఁయ్' అంటూ అల్లరి చేస్తోంది. అత్తగారు తాడు విప్పిందల్లేవుంది. ఆవుదూడ దౌడుతీసింది తల్లి దగ్గరకు. క్రితంరోజు అత్తగారితో, ఆవుపాలు తను తీస్తానని అడిగింది. అత్తగారు వాకిలిదొడ్డు ఊడ్వటంపని కోడలికిచ్చి, ఆవును విడవటం తను అట్టేపెట్టుకొంది. సరే! కోడలి సరదా చూచి డిపార్టుమెంటు మార్పుకునేందుకు సిద్ధపడి 'అలాగే' అంది.

ఆవుదూడకంటే చలాకీగా పరుగెత్తింది కొత్తకోడలు, అత్తగారు పాలు తీయటం ఎక్కడ మొదలుపెట్టేస్తుందో అని. అప్పుడే ఆవు చేపింది. తోడుమాలు చెంబు క్రిందపెట్టి, దూడను లాగి అవతలికట్టు కొయ్యకు కట్టివేస్తోంది అత్తగారు. కోడలు యిదే సమయం అని తోడుమాలు చెంబు చేత్తో పుచ్చుకొని పొదుగు దగ్గర కూర్చుని పాలుపిండటం మొదలుపెట్టింది. అత్తగారు వెను దిరిగి, జరిగిన పరిస్థితిని చూచి, చీపురు పుచ్చుకొని వాకిలి చిమ్మటం మొదలుపెట్టింది.

పితికేది కొత్తవాళ్ళయినా, గంగిగోవు కదలకుండా పాలుయిస్తోంది. అత్తగారు పాలుపితుకుతోంటే, పాలధారల సవ్వడి తాళరాగాది ధ్వనులతో మిళితమై, నృత్యగీతం పాడుతున్నట్లు ప్రతి తెల్లవారుజామూ, 'ఝుయ్యిఝుయ్యి'మని ప్రతిధ్వనించేది. ధార సంపు లేకుండా వీణ తీగలాగా వచ్చేది.

కానీ, యీనాడు పాలధార ఒక్కటీ చెంబు మీద పడి చిందిపోతోంది. అత్తగారికి మల్లే, మడమలెత్తి గొంతుక కూర్చొని, తప్పాలను మోకాళ్ళతో పట్టి, తలను ఆవుకు పోటీపెట్టి రెండు చేతుల్తో తీద్దామని కూర్చోబోయి తూలింది. గబాలున వరిగిపడే చెంబును పట్టుకుంది. అప్పటికే ఆలస్యమైంది. తప్పాలా మూడు పాళ్ళకే నిండింది. ఆవు దూడ ఓపిక పట్టలేకపోయింది లేగ దూడైనప్పటికీ, తన లేబ్రాయపు ఉత్సాహాన్ని బలంగా మార్చి, తాడు తెంపుకొచ్చేందుకు పోటుపట్లు పడుతోంది. గుటుపు తెలుసుకొని మెల్లగా తాడు నుండి తలను జార్చుకొని దబాలున వచ్చింది. కొత్తకోడలు సిగ్గులేక, తీసిన పాలు చాలనుకొని లేచింది. వెత్తి చెంబును అత్తగారు చూస్తే చిన్నతనంగా వుంటుందని, ఆవిడగారు వచ్చేలోపలే, కుచ్చిళ్ళు పైకిదోపి కుంప కడిగి, దాలిపెన పాలు పెట్టింది.

అత్తగారు కళ్ళాపుచల్లి వచ్చి, చూచి 'అప్పుడే పాలుకూడా పెట్టావుటే! ఇంకా యేం? పరవాలా! అఁ వాడు వస్తాడు తెల్లవారుజాము బండికి – వచ్చేటప్పటికి కాఫీ కాచుకో–రాత్రి ఎందుకని రాలేదో ఏమిటో? బహుశా బండి తప్పిపోయి వుంటుంది. భోజనమది ఎక్కడ చేశాడో ఏమిటో – ఈ బండికి వస్తాడు' అనుకుంటూ వెళ్ళిపోయింది.

కొత్తకోడలు "అతను ఎక్కడ పడుకున్నారో ఏమిటో!" అనుకొని కాఫీకి నీళ్లు పెట్టింది.

అత్తగారి వద్దకు వెళ్ళి "రాత్రి ఎక్కడ భోంచేసి వుంటారు?" అని అడిగింది.

'ఆఁ ఏహోటల్లోనో భోంచేస్తాడు' అంది.


'అయితే పడుకోవటం...?' అసలు తీర్చుకోవలసిన సందేహానికి ప్రశ్న వేసింది.

'ఆ హోటల్లోనే మంచం తీసుకు పడుకుంటాడు.'


FREE

అమూల్యమగు మీ జీవితము సౌఖ్యవంతముగా నుండుటకుగాను, రాజవైద్యుల సలహాలు ఉచితముగా చెప్పబడును. వయస్సు, రోగసూచనలు చెప్పవలయును.

Contact
MADAN MANJARI PHARMACY
KALBADEVI
Ramwadi, BOMBAY-2.




వ్యాపార వివరములకు వ్రాయండి
ఫెర్‌ఫ్రెడ్ పెరీరా ప్రైవేట్ లి.
మదరాసు-7

కువహారి మాత్రలు (Regd)

ఋతుకాలములో అనేక బాధలుపడే స్త్రీలకు అమోఘమైన ఔషధం సాదా రు. 3. స్పెషల్ రు. 5. ఎక్‌స్ట్రా) స్పెషల్ రు. 8. పెద్ద మందుల షాపులన్నింటిలో దొరుకును.

P. Devee & Co.. (AP) Calcutat 40



అప్పటికి మంచు విప్పారింది, అరుణ కాంతులమధ్య తెల్లటి కాంతి చొచ్చుకొని వస్తోంది. పక్షులు గూళ్ళు విడచి ఆహారాన్వేషణకు బయలుదేర పోతున్నాయ్. గొంగళి కప్పుకొని, గొర్రెల కాపరి మందను తోలుకు వెడుతున్నాడు. ఊరు మధ్యనుండి కూరో 'తోటకూరా' అంటూ కోడికూతలాగా వినవచ్చింది.

చీకటి చాటున నీళ్ళు తెచ్చుకోనేపడుచు పిల్లలు తెల్లవారిపోతోందని, త్వరగా బిందెలను చంకన పెట్టుకొని, అందెల చప్పుళ్ళతో చెరువుకు వెడుతున్నారు పాలేరు బుడ్డాడు వళ్ళు విరుచుకుంటూ వచ్చి సావిడి బాగు చేయటం మొదలు పెట్టాడు. కొత్తకోడలు అజమాయిషీగా సావిడి దగ్గరకు వెళ్ళింది.

'రాత్రి గొడ్లకు మేత వెయ్యకుండానే వెళ్ళిపోయావేరా—? అయ్యగారు లేరనా?' అంది.

పాలు త్రాగిన ఆవుదూడ, అమితోత్సాహంగా దొడ్డిని విడిచి పరుగులు తీస్తోంది. బుజాలమీద బిందె లెత్తుకొచ్చే ఆ పడుచులను బెదరకొట్టింది. కంగారుగా వేసిన అందెల మ్రోతకు తన మెడ గంటల చిరుధ్వనిని వంత కలిపింది అంగుళో ఒకపడుచు ముద్దొచ్చే

ఆ దృశ్యాన్ని చూస్తున్న కొత్తకోడలు మనసు ఉప్పొంగి, పూలుకోసి లేగదూడ మెళ్ళో దండ కడదామని, దబదబా పూల చెట్లువద్దకు వెళ్ళింది.

తన ఆనందాన్ని తెలియజెప్పటానికి చెంత భర్త లేడు. ఈ ఒక్క రాత్రికే భర్తృ సందర్శనం లభించి యుగయుగాలైనట్లు బాధపడింది తన విరహాన్ని, ఆ వసంతోదయాన వలపు తలపులతో వెళ్ళ మారుస్తోంది. ఆ తలపుల మధ్య, పువ్వులుకూర్చి చక్కటి మాల కట్టింది. వసంతరావు లేని వసంతోదయం కొరతగా తోచింది. మాల మెళ్ళో వేద్దామని ఆవుదూడకోసం వెళ్ళింది. అది ప్రొద్దు తిరుగుడు పూవు మీదపడిన ప్రసన్న కిరణాలను పరిశీలిస్తున్నట్లు నుంచుంది కొత్త కోడలు చెంతకు వెళ్ళే సరికి, చెలగాటగా పరుగెత్తింది. పట్టుకోవాలని వెంటపడింది కొత్త కోడలు.

అత్తగారు, దొడ్డినపడి కొత్త కోడలు వేస్తున్న చిందులూ, కోడెదూడ చిందులూ విడ్డూరంగా చూస్తోంది. చేతికి చిక్క-చిక్క నట్లువచ్చి, తప్పించుకు పారిపోతున్న కోడెదూడను వసంతరావువచ్చి పట్టుకున్నాడు. కొత్తకోడలు పరుగు దూడదగ్గర ఆగింది.

'ఏమిటా చిందు' లన్నాడు వసంతరావు.

అని చూపులతో నే సమాధానమిచ్చి' దూడకు వేద్దామనుకున్న దండ వసంతరావు మెళ్ళో

## అతని గొడవ

అద్దెకిచ్చిన పెద్దబంగళా పై అంతస్తులో ఉంటున్న ఇంటి యజమాని దగ్గరకు అర్ధరాత్రి అద్దెకుంటున్న ఒకాయన వచ్చి సూటిగా యిలా ప్రశ్నించాడు.

'ఏమండీ. అర్ధరాత్రి అపరాత్రి భర్తతో కయ్యాలాడే గయ్యాళి ఇరుగు పొరుగువాళ్లకు నిద్రాభంగం కలిగిస్తోంటే మీరు కల్పించుకోరేం?'

యజమాని: మీరా ప్రక్క పొరుగున వుంటున్నారా?

"కాదు-నేనామె భర్తనే" అని ఆయన తటాలున సమాధానం యిచ్చాడు.